
# పాలకూర సీతాలత

# అనుకోనిది



ధర్మాధికారి ఆరోజు ఎందుకో చాలా ఉత్సాహంగా కనిపించాడు. పెద్ద సంసారంతో, చాలీచాలని జీతంతో ఎప్పుడూ నిరాశగా వుండే అతను ఏదో పెన్నిధి దొరికినంత సంతోషంతో ఎందుకు వున్నాడో అని సంశయించాడు అతని కొలీగ్ శతభిషం. అడగబోయేంతలో ధర్మాధికారే అన్నాడు

"నిన్న నాకు చాలా లక్కీడే..."

"ఎందుకని?" ప్రశ్నించాడు శతభిషం.

"నిన్న సాయంత్రం చీకటి పడబోతున్నప్పుడు సిగరెట్లు కొనుక్కుందామని బయటకు బయలుదేరుతూ సైకిలు తియ్యబోయాను. సైకిలు నేను సాధారణంగా ఇంటిముందున్న గన్నేరు చెట్టు క్రింద పెడతాను. అప్పుడే కనిపించింది..."

"ఏమిటి"?

"ఉడుం..."

"ఉడుమా?" అర్థం కానట్లు తెల్లబోతూ అడిగేడు శతభిషం.

"అవును... దాని గురించి నీకు తెలీదా?"

అడ్డంగా తలవూపాడు శతిభిషం తనకు దాని గురించి ఏమీ తెలీదని...

"ఆఫీసుకు రాగానే మొదలుపెట్టారా కబుర్లు. పని చెయ్యండోయ్..." అంటూ సెక్షనాఫీసర్ కసిరాడు.

చిన్నబుచ్చుకున్నాడు ధర్మాధికారి. 'తర్వాత చెప్తా'నంటూ తన సీట్లోకి వెళ్ళిపోయాడు. శతభిషం కూడా తన సీట్లోకి వెళి కూర్చున్నాడు కానీ అతని మనసు మనసులో లేదు. అతని ఆలోచనలన్నీ 'ఉడుం'మీదే వున్నాయి. అలాగే ఆలోచిస్తూ మరోసారి చివాట్లు తిన్నాడు సెక్షనాఫీసరు చేత.

లంచ్ బ్రేకులో మిత్రులిద్దరూ కాంటీన్‌కి వెళ్లారు.

"ఉడుం గురించి నీకు తెలీదా?" మళ్ళీ అడిగాడు ధర్మాధికారి.

అడ్డంగా తల వూపబోయి చిరు కోపంతో అన్నాడు —

"ఇందాకా తెలీదంటూ అడ్డంగా తల ఊపాను కదా... ఎన్నిసార్లు తల వూపాలి" కాఫీ త్రాగుతూ ఇద్దరూ కబుర్లు చెప్పుకున్నారు.

"ఉడుం అన్నది ప్రాకే జంతువు. రెండు లేక మూడు అడుగులు పొడవుంటుంది. మొసలి ఆకారంలో వుంటుంది. బూడిద రంగు. అది సాధారణంగా ఇళ్ళ మధ్యకు రాదు. అది గోడకు అతుక్కుని వుంటే దాన్ని పట్టుకుని లాగడం ఏనుగుకి కూడా సాధ్యం కాదు. అందు వల్లనే ఎవరైనా మొండి పట్టు పడితే 'ఉడుం పట్టురా బాబూ...' అంటారు. ఛత్రపతి శివాజీ శత్రువుల కోటలోకి ప్రవేశించడానికి గోడ ఎక్క వలసి వచ్చి ఈ వుడుంని ఉపయోగించాడట. ఉడుం నడుముకి తాడు కట్టి కోట పైకి విసిరాడట. క్రిందకు వేళ్ళాడు తున్న తాడుకొస ఆధారంగా అతను పైకి ఎక్కాడట. ఉడుం గోడని అంతగా అతుక్కు పోతుందన్న మాట. దాని చర్మం చాలా దళసరిగా వుంటుంది. దాని మీంచి జీపువెళ్ళినా దానికి ఏమీ కాదు.."

ధర్మాధికారి వివరిస్తూ పోతుంటే శ్రద్ధగా వింటున్నాడు శతభిషం.

"అయితే?" అన్నాడు శతభిషం.

"అయితే ఏమిటి?" అర్థం కానట్లు అడిగాడు ధర్మాధికారి.

చిరాగ్గా ముఖంపెట్టాడు శతభిషం.

"అది కాదురా... ఈ ఉడుం చరిత్రకీ, నీ లక్‌కీ ఏమిటి సంబంధం?" అన్నాడు.

హుషారుగా తలెగరేశాడు ధర్మాధికారి.

"అదే చెప్తున్నా... అది అందరికీ కనపడదు. దాన్ని చూస్తే ఆ చూసినవాళ్ళకు 'అనుకోనిది ఏదో జరుగుతుంది..." అన్నాడు ధర్మాధికారి.

"అంతా మూఢనమ్మకం" కొట్టిపారేశాడు శతభిషం.

"నేను ఒప్పుకోను. ఈ విషయం చాలామందికి తెలుసు. మా మామయ్య విషయంలో ఇది నిజం అయ్యింది. ఆయనకు ఒకరోజు ఇలాగే కనిపించిందట. ఆ తర్వాత ఎవరిదో ఆస్తి ఆయనకు కలిసి లక్షాధికారి అయిపోయాడు..." అన్నాడు ధర్మాధికారి.

ఆశ్చర్యంగా విన్నాడు శతభిషం.

"అవును. ఇలాంటివే ఇంకో రెండు మూడు విన్నాను. తప్పకుండా 'అనుకోనిది' ఏదో జరుగుతుంది నాకు చూడు..." అన్నాడు కాఫీ తెస్తూ.

"అలాగా... అయితే కంగ్రాచ్యులేషన్స్..." అన్నాడు శతభిషం.

బోలెడు సంతోషపడి పోయేడు ధర్మాధికారి.

"థాంక్యూ" అన్నాడు.

"ఆ తర్వాత అది ఎక్కడకు వెళ్ళిపోయింది?" అడిగేడు శతభిషం. ఇంకా అక్కడే వుంటే తను కూడా వెళ్ళి దాని దర్శనం చేసుకోవచ్చునన్న ఆశతో.

"సైకిలు తీస్తున్న చప్పుడికి బెదరి జరజరా పాక్కుంటూ రోడ్డు దాటింది. దాన్ని నేను స్పష్టంగా చూశాను. మా ఆవిడకు కూడా చూపించాలని సైకిల్‌స్టాండ్ వేసి దాన్ని పిలిచి అది వెళ్ళినచోట వెళ్ళి చూశాం. మా ఇంటిముందు రోడ్డు అవతల అంతాఖాళీ స్థలం కదా... ఏ తుప్పల్లోనో దూరిపోయి వుంటుంది. మరెక్కడికో వెళ్ళిపోయి వుండొచ్చు కూడా..." అన్నాడు ధర్మాధికారి.

"ఈరోజు మా ఇంటివైపు వస్తే బాగుండును" ఆశించాడు శతభిషం... వాళ్ళ ఇద్దరి ఇళ్ళూ ఆరుమైళ్ళ దూరంలోవున్నా ఏదో ఆశతో...

"ఏమో! ఐ విష్ టు హేపెన్ సో..."

"థాంక్యూ" అన్నాడు శతభిషం. ధర్మాధికారి ,ఏం మాట్లాడలేదు.

"నువ్వు కూడా లక్షాధికారి అయిపోతావు" అన్నాడు శతభిషం. తన అసూయ కనపడనీయకుండా.

"చూద్దాం" అన్నాడు ధర్మాధికారి.

టైము కావడంతో ఆఫీసులోకి వెళ్ళిపోయారు ఇద్దరూ.

* * *

ఆ మర్నాడు ఆఫీసులో ధర్మాధికారి అన్నాడు.


"నాకు ఆస్తి కలిసే అవకాశం లేదు. అందుకే లాటరీ టిక్కెట్లు తీసుకున్నా. నాలుగు రోజుల్లో డ్రా. మూడుకోట్లు అది రావచ్చు."

శతభిషం కళ్ళు మెరిశాయి. అతనికొక ఆలోచన వచ్చింది.

"ఒరేయ్! లాటరీ టిక్కెట్టు ఖరీదులో సగం నేను ఇస్తాను. బహుమతిలో సగం..." మధ్యలోనే అడ్డుపడ్డాడు.

"వద్దురా... నా అదృష్టంలో భాగం కోరకు... ఉడుమును చూసిన ఫలం పూర్తిగా నాకే దక్కనీ..."

**"సైకిల్ తీస్తున్న చప్పుడుకి బెదిరి జరజరా పాక్కుంటూ రోడ్డు దాటింది. దాన్ని నేను స్పష్టంగా చూశాను. మా ఆవిడకు కూడా చూపించాలని సైకిలు స్టాండువేసి దాన్ని పిలిచి అదివెళ్లిన చోటు వెళ్ళి చూశాం.**



శతభిషం మిత్రుడిని ఒప్పించడానికి శతవిధాలా ప్రయత్నించాడు కానీ లాభం లేకపోయింది. సరిపెట్టుకోక తప్పలేదు.

ఆ మర్నాడు మరొక లాటరీ టిక్కెట్టు కొన్నట్లు చెప్పాడు ధర్మాధికారి.

"ఎలాగూ అదృష్టం కలిసి వస్తున్నప్పుడు ఎక్కువ రాబట్టుకోవాలనుకోడంలో తప్పలేదు కదా! అందుకే మరొక స్టేట్‌ది కొన్నాను. దీని డ్రా కూడా ఆరోజే."

ఆ మాటవిని పెద్దగా ఆసక్తి చూపలేదు శతభిషం.

శతభిషంకి కోపం వచ్చిందని గ్రహించేడు ధర్మాధికారి.

ఆప్యాయంగా శతభిషం చెయ్యి తనచేతిలోకి తీసుకుని నొక్కాడు.

"సారీరా... నన్ను అపార్థం చేసుకోకు. ఉదయం కనిపించనిది నాకే కనుక ఆ అదృష్టం నాదే. నీకు కనిపించలేదు కనుక నీ దురదృష్టం నాక్కూడా తాకచ్చు ఇద్దరూ కలిసి టిక్కెట్టు తీసుకుంటే. అందుకే వద్దన్నాను. లాటరీ తగిలితే... నీకు కొంత ఇస్తాను.."

శతభిషం ముఖం శతసూర్యకాంతులతో మెరిసిపోయింది.

"థాంక్స్" అన్నాడు.

మూడురోజులు గడిచిపోయాయి.

రేపు ఉదయం పేపర్‌లో లాటరీ ఫలితాలు రావాలి.

ఆ రాత్రి ఏదో ఆలోచిస్తూ కూర్చున్నాడు శతభిషం.

ఉదయం కనపడితే ఆశించనిది జరుగుతుందని అన్నారు కానీ ఆశించేది జరుగుతుందని లేదు. ఆశించేది జరిగేపక్షంలో లాటరీ తగిలే ఛాన్సువుంది. అది తగలవచ్చని ఆశించాడు కనుక కాని ఆశించనిదే జరిగేపక్షంలో ఆ లాటరీ తగలకపోవచ్చు. లాటరీ టిక్కెట్టుకొని దాన్ని

# ముఖాముఖి



*విజయలక్ష్మి మురళీధర్*
*కేరాఫ్: డాక్టర్ బి. మురళీధర్,*
*ఐ.బి. 10, కె.ఎమ్.సి కాంపస్,*
*వరంగల్*

రవ్వల సీతాదేవి (మద్రాసు)

ప్ర. కంగ్రాట్యులేషన్స్— మీ కథకు ప్రయిజువచ్చినందుకు.

జ. థాంక్స్ ఎలాట్

కె.సుధాకరరెడ్డి (కర్నూలు)

ప్ర. మీరు తెలుగువారు కాదట. మురళీధర్‌గారిని పెళ్ళి చేసుకొన్నాక తెలుగు నేర్చుకొని రచనలు చేస్తున్నారని చెప్పకోగా విన్నాను.

జ. నేను తెలుగుదాన్నే. ఢిల్లీలో చదువుకున్నానని తెలిసిన వారెవరయినా అలా అనుకుంటున్నారేమో!

ఆలపాటి సంగీత (విశాఖపట్టణం)

ప్ర. విజయలక్ష్మి మురళీధర్ అనే పరిచయం చాలనుకుంటున్నారా?

జ. అర్థం అయింది. నేను పుట్టినది భీమవరం పశ్చిమగోదావరి జిల్లా. చాగంటి వారింటి నుంచి పెళ్ళి చేసుకుని బొడ్డపాటి వారింటికి వచ్చాను. మావారి గురించి వేరే చెప్పక్కరలేదనుకుంటా. ఎమ్.ఎ.బి.ఇడిని. ఇద్దరూ మగపిల్లలే కార్తిక్, దీపక్.

సంధ్యారాణి (సికింద్రాబాద్)

ప్ర. మీకంటే మీ వారే స్మార్ట్‌గా ఉన్నట్టున్నారు.

జ. అదీ నాకు ప్లస్ పాయింటే అనుకుంటాన్నేను.

మయూరి సుస్మిత (ఖమ్మం)

ప్ర. మీరు ఆంధ్రభూమికి మాత్రమే వ్రాస్తారెందుకండీ?

జ. ఎందులో రాస్తే మాత్రం నా రచన నాది కాకుండాపోతుందా.

బి.శ్యామల (తిరుపతి)

ప్ర. మీరింత పాప్యులర్ అయ్యారు కదా! ఆ ఘనత మీ ఒక్కరిదే అనుకుంటున్నారా?

జ. నెవర్. టాలెంట్ ఉన్న మనిషి గొప్పతనం కన్నా, నా దృష్టిలో ఆ టాలెంట్‌ని గుర్తించిన వారి గొప్పతనమే ఎక్కువ. నేను పాప్యులర్ అయిన ఘనత, నా టాలెంట్‌ని గుర్తించిన సికరాజు గారిదే అవుతుంది ఎప్పటికీ.

ఆర్.మధుకరం (రాజమండ్రి)

ప్ర. మీవారు మీ పేరుమీద రచనలు చేస్తారని విన్నాం.

జ. రేపు, ఆయన చేసే బ్రెయిన్ ఆపరేషన్లు నిజానికి నేనే చేస్తానని ఎవరయినా చెప్పకుంటే కూడా నమ్మేసేట్లున్నారే?

కె.పార్వతి (అనకాపల్లి)

ప్ర. ఈ లోకంలో ఎక్కువ సుఖపడేవారెవరంటారు?

జ. ప్రేమంటే ఏమిటో తెలియని వారు.

పి.రాజారావు (తుని)

ప్ర. మరీ మగవారిని తిడుతూ వ్రాస్తారెందుకండీ! అంత ద్వేషం ఎందుకు?

జ. ఎట్ ది సేమ్ టయిమ్ స్త్రీకి స్త్రీయే శత్రువు అనే సూక్తిని కూడా నమ్ముతాను.

యాంసాని కొండయ్య (ఘనాపూర్)

ప్ర. మగవాడు ఎంతో కష్టపడి, చమటోడ్చి సంపాదించి ఆడదాన్ని సుఖపెట్టినా మగాళ్ళని ఆడిపోసుకుంటారెందుకు మీ ఆడాళ్ళు

జ. మగవారికంటే కూడా నిజానికి ఎక్కువ కష్టపడేది ఆడవాళ్ళే. ఏ ఎర్నడ్ లీవ్‌లూ, ఏ కాజువల్ లీవ్‌లూ, ఏ సిక్ లీవ్‌లూ, ఏ రకమైన వేకేషనూ లేకుండా, ఏ రకమైన రెస్టూ లేకుండా పనిచేసేది గృహిణి. మరీ దీని గురించి ఏమంటారు?

డి.సుమతి (హైదరాబాద్)

ప్ర.రచయితల్లో మీకెవరైనా స్నేహితులున్నారా?

జ. పరిచయమున్నా ప్రతివారినీ ఫ్రెండ్స్‌గా చెప్పకునే అలవాటు లేదు కాబట్టి లేరనే చెప్పాలి.

బేగం ఉన్నీసా (కాజీపేట)

ప్ర. వందేళ్ళు గడిచాక స్త్రీ పొజిషన్ ఎలా ఉంటుందంటారు?

జ. ఏ దేశాలేలినా, ఎన్ని రాకెట్లు ఎగరేసినా, బేసిక్‌గా, హైలీ పెయిడ్ పనిమిషిగా వంటమనిషిగా పిల్లల్ని కని వంశాన్ని ఉద్ధరించే యంత్రంగానే ఉంటుందనుకుంటున్నా.

బి.యాదగిరి (నల్గొండ)

ప్ర. మగాళ్ళందర్నీ కలిపి తిడతారెందుకు? అలా జనరలైజ్ చేయడం అన్యాయం.

జ. పోన్లెండీ? ఎవ్రీ జనరలైజేషన్ హేజ్ ఎక్సెప్షన్స్ అన్న సంగతి తెలుసు కదా! మీరూ ఆ కోవలోకి వస్తారనుకుని తృప్తిపడచ్చుగా!

ఎస్.పండరీ నాథ్ (శ్రీకాకుళం)

ప్ర. మీ మొదటి కథ ఏది?

జ. బొమ్మగారూ— టీ.వీ

వై. పరిమళా సుబ్రమణ్యం (కొవ్వూరు)

ప్ర. మగాడికో నమస్కారం అన్న మీరు ఇప్పుడు మగాళ్ళున్నారు జాగ్రత్త అని భయపెడుతున్నారేమిటీ?

జ. నమస్కారం పెట్టినా మారని మగాళ్ళు ఉన్నారు కాబట్టి, జాగ్రత్తగా ఉండమని హెచ్చరిక చేస్తున్నానంతే.

*

ఆశించకుండా వుంటే లాటరీ తగులుతుంది. కానీ లాటరీ ఆశించాడే ఘూద్దాం? రేపు తెలుస్తుంది కదా.

ఆ మర్నాడు పేపర్లో ఫలితాలు వచ్చాయి. నంబర్లు లేనందువల్ల శతభిషం రిజల్ట్స్ తెలుసుకోలేక పోయాడు. ఆఫీసుకు వెళ్తే తెలియాలి... అనుకున్నాడు.

ఆరోజు ఒక అరగంట ఆలస్యంగా వెళ్ళాడు ఆఫీసుకు శతభిషం అనివార్య కారణాలవల్ల. అప్పటికే మిగతా స్టాఫ్ ఎక్కడికో బయలుదేరుతున్నారు.

"వస్తావా?' అన్నారు శతభిషంని.

"ఎక్కడికి" అన్నాడు ఆశ్చర్యంగా శతభిషం.

"ఓ నీకు తెలియదు కదూ. ఆఫీసుకు మన ధర్మాధికారి సైకిలుమీద వస్తుంటే లారీక్రింద పడ్డాడట. చాలా సీరియస్‌గా వున్నాడట హాస్పటల్లో. బతకడం కష్టం అంటున్నారు. చూడ్డానికి వెళ్తున్నాం... పద..." అన్నాడు సెక్షనాఫీసరు.

బిత్తరపోయాడు శతభిషం. అతని మెదడు మొద్దుబారింది. దవడ కండరం బిగుసుకుంది. (ఇది యండమూరి వారు తరచూ వాడే వాక్యం. వారికి క్షమార్పణలు...)

"పదండి..." అంటూ తనూ కలిసాడు గుంపులో.

అందరూ కలిసి హాస్పటల్‌కి వెళ్ళారు. కానీ .. కానీ అప్పటికే ధర్మాధికారి చనిపోయాడు. తలొకరూ తలొక విధంగా సానుభూతి పలికారు.

"పాపం... చాలా సడన్... అనుకోనిది జరిగిపోయింది..." అన్నాడు సెక్షనాఫీసర్.

ఉలిక్కిపడ్డాడు శతభిషం.

అవును... అనుకోనిది జరిగిపోయింది.

ఇది ఉడుంని చూసినందువల్ల కలిగిన ఫలితమా? అనుకోనిది జరుగుతుంది. లాటరీ గురించి అనుకున్నాడు కనుక లాటరీ తగల్లేదు. ఆరోజు చచ్చిపోతానని అనుకోలేదు కనుక.. అనుకోనిది జరిగింది. లాటరీ తగిలిందా లేదా?

వాళ్ళ ఆవిడను ఎలా అడగగలడు అలా రోదిస్తున్న సమయంలో —

"పాపం... ఈరోజు లాటరీ తగులుతుందని ఆశించాడు..." అన్నాడు.

"తగల్లేదు... ఏ చిన్న ప్రైజూ రాలేదు". అన్నాడు మరో కొలీగ్.

"ఎలా తెలుసు నీకు?" ప్రశ్నించాడు శతభిషం.

"నేను ఉండేది ఆ వీధిలోనే కదా. ఉదయం ఎనిమిదింటికి కలిశాడు. తన ఆశ నిరాశ అయినందుకు బాధపడ్డాడు. ఆ మధ్య ఉడుం కనిపించిందట... అనుకోనిది జరగాలి... జరగలేదు... అంటూ చింతించాడు" అన్నాడు ఆ కొలీగ్.

"లేదు" అనుకోనిది జరిగింది. ఆ లాటరీ గురించి అనుకున్నాడు కనుక అది తగల్లేదు..." అన్నాడు శతభిషం.

"అనుకోనిది జరిగిందా... ఏమిటది?" అన్నాడు సెక్షనాఫీసర్.

"అతని మరణం... ఆ విషయం ఇప్పుడే కదా మీరు అన్నారు" అంటూ అక్కడ్నుంచి బయటకు వచ్చి వరండాలో బెంచీమీద కూలబడ్డాడు శతభిషం.

ఉడుం కనబడితే అనుకోనిది జరుగుతుందన్న విషయం రుజువు అయినందుకు సంతోషించాలా?

మిత్రుడి అకాల మరణానికి చింతించాలా?

రెండు చేతుల్లో ముఖం దాచుకుని చింతించాడు శతభిషం.

ఇంకా నయం! ... ఆ 'అనుకోనిది జరిగే' దాంట్లో తను భాగం కోరేదు. ధర్మాధికారి అందుకు అంగీకరించక పోవడం మంచిదే అయింది.

లేకపోతే తను కూడా మరణించి వుండేవాడేమో ఆ ఆలోచనకే ఉలిక్కిపడ్డాడు శతభిషం.

అతని మనసులో సన్నటి రొద మొదలయ్యింది. *